
https://vijayamdaily.com
# విజయం
పేజీలు : 9
అక్షర సమరానికి నాంది..
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
శనివారం / డిసెంబర్ 10 / 2022
https://vijayamdaily.com





## మత విభజనతోనే గుజరాత్‌లో
# బీజేపీ గెలుపు

- ఎలక్షన్ బాండ్స్ పేరిట భారీగా డబ్బు వసూలు
- దేశ ప్రయోజనాల కోసం బీజేపీ వ్యతిరేక శక్తులను ఐక్యం చేయాలి
- మోడీకి వ్యతిరేకంగా గట్టిగా నిలబడితేనే కేసీఆర్‌కు మద్దతు
- మునుగోడు ఎన్నికల తర్వాత కమ్యూనిస్టుల గౌరవం పెరిగింది
- 29-31 వ్య.కా.స మహాసభలను విజయవంతం చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా విస్తృత సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**ఖమ్మం, డిసెంబర్ 9(విజయం న్యూస్):** గుజరాత్‌లో మత విభజన పెద్ద ఎత్తున జరిగిందని, దానితోనే బీజేపీ ఈ ఎన్నికల్లో గెలుపొందిందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. మత విద్వేషాలను రెచ్చగొట్టి ఎన్నికల్లో బీజేపీ లబ్ధిపొందుతోందన్నారు. ఎలక్షన్ బాండ్ విధానం పేరుతో భారీగా డబ్బు వసూలు చేసి వాటినే ఎన్నికల్లో ఖర్చు పెడుతోందని ఆరోపించారు. హిమాచల్‌ప్రదేశ్‌లో మతవిద్వేషాలను రెచ్చగొట్టడంలో బీజేపీ పాచికలు పారలేదు కాబట్టే అక్కడ ఓడిపోయిందన్నారు. ఈనెల 29నుంచి 31వ తేదీ వరకు ఖమ్మంలో నిర్వహించే వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను

- మిగతా 2లో



## అభివృద్ధికి నోచుకోని



# మణుగూరు మున్సిపాలిటీ...

- సమస్యలే ప్రధాన అజెండాగా పాదయాత్ర.
- మున్సిపాలిటీ కార్యాలయం పక్కనే ఉన్న చికెన్ & మటన్ మార్కెట్ యాజమానులు మాకు సరైన సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు.
- మణుగూరు మున్సిపాలిటీ ఆఫీసు పక్కనే ఉన్న మెక్కా కార్యాలయం వద్ద అపరిశుభ్రం.
- మణుగూరు మున్సిపాలిటీ కార్యాలయం పక్కనే ఉన్న ఇండ్లకు నీళ్లురాక నల్లా కనెక్షన్ ఇవ్వక ఇంటి యజమానుల ఆవేదన.
- మణుగూరు మున్సిపాలిటీనీ మణుగూరు గ్రామ పంచాయతీగా మార్చాలని వినతి.
- 100 రోజుల పని కల్పించాలంటూ వేడుకోన్న గ్రామస్తులు.

➤ వివరాలు 02లో..


## బీఆర్ఎస్ ఆవిర్భావం మహోజ్వల
# చారిత్రక ఘట్టం

- బీఆర్ఎస్ తో నవ శకం
- ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం బీఆర్ఎస్
- దేశానికి ప్రత్యామ్నాయ శక్తి
- తెలంగాణ దేశానికే దిక్సూచి
- ప్రజలకు, పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శుభాకాంక్షలు



**ఖమ్మం, డిసెంబర్ 9 (విజయం న్యూస్):** బీఆర్ఎస్ ఆవిర్భావం దేశ రాజకీయాల్లో మహోజ్వళ చారిత్రక ఘట్టానికి నాంది అని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ తో కలసి పాల్గొన్న నామ శుక్రవారం ఈమేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. బీఆర్ఎస్ ఆవిర్భావం రోజు ఎంతో సుదినమన్నారు. కేసీఆర్ నాయకత్వంలో నవశకం

- మిగతా 2లో



## బాధితులకు ప్రమాద బీమా చెక్కులు
# పంపిణీ చేసిన రేవంత్ రెడ్డి

- ఖమ్మం జిల్లా నుంచి ఆరు కుటుంబాలకు అందజేసిన పీసీసీ అధ్యక్షుడు
- హాజరైన డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ళ, పీసీసీ సభ్యులు రాందాసు

**(ఖమ్మం-విజయం న్యూస్):** ఏఐసీసీ అగ్ర నేత సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం గాంధీయన్ ఐడియాలజీ సెంటర్ (హైదరాబాద్) బోయినపల్లి నందు నిర్వహించిన రాజీవ్ గాంధీ ప్రమాద బీమా చెక్కులను పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి బాధిత కుటుంబాలకు చెక్కులను పంపిణి చేశారు. ఖమ్మం పార్లమెంటరీకి చెందిన ఆరుగురు వడ్డియా హరి, ధరావత్ దివ్య, పూరేటి శైలజ, గుగులోత్ దేసు, కామా శిలువమ్మ, వంగాల మాణిక్యా ఇటీవలే ప్రమాదంలో చనిపోవడంతో కుటుంబాలకు రాజీవ్ గాంధీ ప్రమాద బీమా రెండు లక్షల చెక్కు లను పిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి ,జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ చేతుల మీదుగా అందజేశారు.

- మిగతా 2లో

## బీఆర్ఎస్ ఆవిర్భావం మహోజ్వల

# చారిత్రక ఘట్టం

(మొదటి పేజీ తరువాయి)

ఆరంభమైందన్నారు. తెలంగాణ అభివృద్ధి మాడల్‌తో దేశ ప్రజలకు సుపరిపాలనను అందించే నత్తా కేవలం కేసీఆర్‌కు మాత్రమే ఉందన్నారు. దేశాన్ని ప్రపంచ దేశాలకు ధీటుగా అభివృద్ధి చేసేందుకు బీఆర్ఎస్ కృషి చేస్తుందన్నారు. దేశ ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపమే బీఆర్ఎస్ అన్నారు. జాతీయ రాజకీయాల్లో బీఆర్ఎస్ అత్యంత కీలకమైన పాత్రను పోషిస్తుందని నామ పేర్కొన్నారు. కేసీఆర్ నిర్దేశకత్వంలో మరో నయా భారత్ నిర్మాణం జరుగుతుందని సర్వత్రా నమ్మకం , భరోసా ఏర్పడిందన్నారు. దేశ ప్రజల్ని జాగృతం చేసి, సుభిక్ష భారతావని నిర్మాణానికి బీఆర్ఎస్ శ్రమిస్తుందని నామ అన్నారు. బీఆర్ఎన్ ఏర్పాటుతో అన్ని వర్గాలకు ఒక భరోసా ఏర్పడిందని అన్నారు. నరికొత్త రాజకీయ సిద్ధాంతంతో ముందుకు వస్తున్న బీఆర్ఎస్ కు అన్ని వర్గాల మద్దతు లభిస్తుందన్నారు. నేడు దేశానికి ప్రత్యామ్నాయ శక్తి బీఆర్ఎన్ మాత్రమేనని నకల జనులు నమ్ముతున్నారని అన్నారు. మా ఉద్యమ నాయకుడు కేసీఆర్ అడుగుజాడల్లో నడిచి, సైనికుడిలా పనిచేస్తానని నామ స్పష్టం చేశారు. తెలంగాణ మాడల్ స్ఫూర్తితో దేశాన్ని మరింత బాగు చేసుకునేందుకు ముందుకు సాగుతామని తెలిపారు. కేసీఆర్ 8 ఏళ్ల పాలనలో తెలంగాణా లో అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి జరిగిందని అన్నారు. రైతుబంధు, రైతు బీమా, ఇంటింటికి తాగునీరు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ,ఆసరా ఫించన్లు తదితర అభివృద్ధి కార్యక్రమాలు దేశాన్నే ఆకర్శించాయని నామ తెలిపారు. తాను పార్లమెంట్ లో ఉన్నప్పుడు వేరే రాష్ట్రాలకు చెందిన ఎంపీలు పార్టీలకతీతంగా నా వద్దకు ప్రత్యేకించి వచ్చి తెలంగాణాలో ఇన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారా అంటూ ఆశ్చర్య పోయేవారని నామ తెలిపారు.ఎంతో అభివృద్ధి సాధించిన తెలంగాణ నేడు దేశానికే డిక్చుచిగా మారిందన్నారు. నేడుదేశ గతిని మార్చి, గుణాత్మకమైన మార్పు కోసం పోరు సాగుతుందన్నారు. కేసీఆర్ సంక్షేమం, అభివృద్ధితో వడివడిగా ముందుకు అడుగులు వేసి, భారత దేశానికి దిక్చూచిగా మారారని, ప్రజల స్థితిగతులు మార్చేందుకు స్పష్టమైన ప్రణాళికతో ముందుకు పోతున్నారని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి మాడల్ ను దేశ వ్యాప్తంగా పరిచయం చేయనున్నారని చెప్పారు. దేశ రాజకీయాల్లో గుణాత్మకమైన మార్పు దిశగా అడుగులు ముందుకుపడుతున్నాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్ తో దేశ రైతాంగం బంగారు భవిష్యత్ అవుతుందని, వారికి మరింత మేలు జరుగుతుందని ఆన్నారు . రాష్ట్ర ప్రజలకు, పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు.

# మత విభజనతోనే గుజరాత్‌లో బీజేపీ గెలుపు

(మొదటి పేజీ తరువాయి)

విజయవంతం చేయాల్సిందిగా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు మాచర్ల భారతి అధ్యక్షతన స్థానిక మంచికంటి మీటింగ్ హాల్‌లో శక్రవారం నిర్వహించిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో తమ్మినేని మాట్లాడారు. మత విభజన జరగకుండా చూడటంతో పాటు బీజేపీ వ్యతిరేక శక్తులను ఐక్యంగా ఉంచడమే ధ్యేయంగా సీపీఐ(ఎం) పనిచేస్తుందన్నారు. బీజేపీకి దీటుగా ప్రస్తుతం కేసీఆర్ పోరాడుతున్నా ప్రాంతీయ పార్టీలు రాజకీయ అవసరాలకు అనుగుణంగా వ్యవహరిస్తాయనే విషయాన్ని విస్మరించడానికి వీల్లేదన్నారు. కేసీఆర్ అధికారానికే ఎసరు వచ్చే పరిస్థితి ఉత్పన్నమైంది కాబట్టే బీజేపీకి దూరమయ్యాడన్నారు. రాజ్యాంగ విలువలను నాశనం చేస్తూ, మత విద్వేషాలను రెచ్చగొడుతున్న బీజేపీతో దేశానికి ప్రమాదం పొంచివున్న నేపథ్యంలో ఆ పార్టీ వ్యతిరేక శక్తులను చేరదీస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగానే కేసీఆర్‌కు దగ్గరయ్యామన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా గట్టిగా నిలబడితేనే కేసీఆర్‌కు మద్దతు ఉంటుందన్నారు. భవిష్యత్తులో పొత్తులు కుదిరే అవకాశం ఉండవచ్చు కానీ ఇప్పటి వరకూ దీనిపై ఏపార్టీతోనూ చర్చలు జరగలేదన్నారు. రాష్ట్రంలో 9 నియోజకవర్గాలపై కేంద్రీకరణ యథావిధిగా కొనసాగుతుందన్నారు. దీనిలో జిల్లాలోనే నాలుగు స్థానాలు ఉన్నాయని చెప్పారు. మునుగోడు ఎన్నికల్లో టీఆర్ఎస్‌తో కలిసి బీజేపీని ఓడిరచడంతో కమ్యూనిస్టుల పట్ల గౌరవం పెరిగిందన్నారు. కేంద్రం



విచ్చలవిడిగా ధరలు పెంచుతున్న నేపథ్యంలో గ్రామీణ నిరుపేదలపై విపరీతంగా భారం పడుతోందన్నారు. జిల్లాలో జరిగే వ్యవసాయ కార్మికసంఘం మహాసభలకు భారీగా జన సమీకరణ చేసి కేంద్రం విధానాలు, ధరల పెరుగుదలను తిప్పికొట్టాలన్నారు. ఖమ్మంలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలు రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పాలని ఆకాంక్షించారు.

పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మహాసభల విజయవంతానికి దిశానిర్దేశం చేశారు. ప్లీనరీ ప్రారంభానికి ముందు పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్యాణం వెంకటేశ్వరరావు సంతాప తీర్మానం ప్రవేశ పెట్టారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పొన్నం వెంకటేశ్వర రావు, బుగ్గవీటి సరళ, భూక్యా వీరభద్రం, బండి రమేష్, బొంతు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు ప్రమాద బీమా చెక్కులు

# పంపిణి చేసిన రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వాలు అత్యధికంగా నిర్వహించి రాజీవ్ గాంధీ ఉచిత ప్రమాద బీమా ప్రజలకు అందేలా కృషిచేసిన మండల



కాంగ్రెస్ కమిటి అధ్యక్షులను, మండలాలలో సభ్యత్వాలు నిర్వహించిన బూత్ ఎన్రోలర్స్ ను అభినందించారు.

ఈ కార్యక్రమంలో వీరితోపాటు టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి వర్యులు సంభాని చంద్రశేఖర్, వైరా నియోజకవర్గ పిసిసి సభ్యులు వడ్డే నారాయణరావు, మాళోత్ రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు యడ్లపల్లి వీరయ్య చౌదరి, వైరా అసెంబ్లీ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అద్యక్షులు పమ్మి అశోక్, మాళోత్ మంగీలాల్ నాయక్, కరాటే నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి నోచుకోని

# మణుగూరు మున్సిపాలిటీ...

**మణుగూరు డిసెంబర్ 9 (విజయం న్యూస్):** మణుగూరు మున్సిపాలిటీలోని చాపల మార్కెట్, ఆదర్శ నగర్, చాకలిఐలమ్మనగర్ ఏరియాలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్లే వర్షాకాలంలో వర్షం పడినప్పుడు వాగులు నిండి ఊరు మీదకు వచ్చి ఇళ్ళులు మునిగి పోతున్నాయని ప్రజలు అంటున్నారు. మున్సిపాలిటీ సమస్యపై గలమెత్తిన సామాజిక కార్యకర్త కర్నె రవి, మాజీ జడ్పిటిసి పాల్వంచ దుర్గ ఏడు రోజు పాదయాత్ర కొనసాగించారు. మణుగూరు మున్సిపాలిటీ అవడం వల్ల మాకు ఉపాధి హామీ పథకం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ గ్రామంలో సైడ్ డ్రైనేజీ రూపాయలు ఖర్చు చేశారని, అభివృద్ధి అనేది శూన్యం అని ప్రజలు అంటున్నారు. మున్సిపాలిటీ ప్రజలు మణుగూరు మున్సిపాలిటీని మణుగూరు గ్రామ పంచాయతీగా మార్చాలని, ఉపాధి హామీ పథకం కావాలని కోరుతూ సామాజిక కార్యకర్త కర్నె రవికి, మాజీ జడ్పిటిసి





చాపలు మార్కెట్ ఏరియాలో మున్సిపల్ ఆఫీస్ పక్కనే వీధిలో నల్లా కనెక్షన్ లేక నల్లా నీళ్ళు రాక మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్నామని సామాజిక కార్యకర్త కర్నె రవికి, మాజీ జడ్పీటీసీ పాల్వంచ దుర్గకు తెలిపారు. మణుగూరు వ్యవస్థ లేవని మొదటి ,రెండు , మూడు, నాలుగు, పట్టణ ప్రగతి పథకం వల్ల చాపలు మార్కెట్,ఆదర్శ నగర్, చాకలి ఐలమ్మ నగర్ ఏర్పాటు చేసిన పట్టణ ప్రగతి పార్కు లో మొక్కలు చనిపోయని తెలిపారు. ఈ ఏరియాలో అభివృద్ధి పేరుతో కోట్ల పాల్వంచ దుర్గకు విన్నవిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పాల్వంచ దుర్గా, బండి జగదీష్,దారాజు.నాగేష్, సురేష్, కోయ్యడ.సాంబశివ రావు,ఈసం. నరేందర్ , కారం.సీతారాములు, మొదలగు వారు పాల్గొన్నారు.

జిల్లా స్టాఫర్లు.. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను

వేగవంతమైన మీడియా ..నిజాయితీ కలిగిన మీడియా కావాలని జనం కోరుకుంటున్నారు. అలాంటి ఆలోచనతోనే జనం కోసం.. నిజం కోసం.. ప్రతి వార్త ప్రజల కోసం అనే ట్యాగ్‌లైన్‌తో జనం ముందుకు వచ్చిన మా విజయం తెలుగు టీవి , యూట్యూబ్ చానల్ ను ప్రారంభించిన అతి కొద్దిరోజుల్లోనే అత్యధిక ప్రజాదరణ పొందింది. అలాంటి దమ్మున మీడియాలో పనిచేసేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాష్ట్రాల నుంచి జిల్లా స్టాఫర్లు. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను. ఎటువంటి టార్గెట్‌లు లేవు ఆసక్తి కలిగిన వారు మీ రిజమ్‌ను hanumananjaiah@gmail.com పంపించగలరు.

Vijayam TV

విజయం టివి తెలుగు న్యూస్ చానల్





# తెలంగాణ తల్లి సోనియమ్మ

- ఎన్నో ఏండ్ల నాటి కల సాకారం అమ్మతోనే సాధ్యం అయింది
- బంగారు తెలంగాణ కూడా కాంగ్రెస్ తోనే సాధ్యం
- నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్
- నగరంలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు
- మామిల్లగూడెం అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం
- 6 డివిజన్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిసిసి మెంబర్, మొహమ్మద్ జావిద్

**(ఖమ్మం -విజయం న్యూస్):** సోనియమ్మ 'తెలంగాణ తల్లి' అని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ కొనియాడారు. శుక్రవారం సోనియా గాంధీ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసుకొని వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. 6వ డివిజన్లో జెండా ఆవిష్కరణ చేశారు. మామిల్లగూడెం అమ్మ ఫౌండేషన్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నో ఏండ్ల నాటి పోరాటం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కాంగ్రెస్ ప్రభుత్వంతో తల్లి సోనియా గాంధీ తో సాధ్యమైందని అన్నారు. ఎందరో అమరవీరుల త్యాగాలను, ఆత్మ బలిదానాలను దృష్టిలో పెట్టుకొని 2009 డిసెంబర్ 9న ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై కీలక ప్రకటన చేసి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని అన్నారు. గొప్ప గొప్ప సంస్కరణలన్ని కాంగ్రెస్ ప్రభుత్వంలోనే జరిగాయని స్వాతంత్ర ఏర్పాటు నుంచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వరకూ కాంగ్రెస్ పాత్ర లిఖించదగినదని అన్నారు. అత్త,భర్త అతి కిరాతకంగా చంపబడ్డా ఇద్దరు పిల్లలతో దేశం కోసం నిలబడ్డ గొప్ప యోదురాలు అమ్మ సోనియమ్మ అని కొనియాడారు. సీఎం కేసిఆర్ అబద్ధపు వాగ్దానాలతో గద్దెనెక్కి సోనియమ్మ ఆకాంక్షలను కాలరాస్తున్నాడని అసహనం వ్యక్తం చేశారు. నిధులు, నియామకాలు, నీళ్ల




అంటూ అమాయకపు ప్రజానీకానికి ఎరవేసి తెలంగాణ గద్దెనెక్కి ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నాడని అన్నారు. నేడు రాష్ట్రంలో రైతుల దుస్థితి అగమ్య గోచరంగా ఉందని, ఇంత వరకు రైతు రుణమాఫీ అందక కొత్త రుణాలు రాక తెలంగాణ రాష్ట్ర రైతాంగం లబోదిబో మంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని దోచుకున్నది చాలక దేశాన్ని ఉద్ధరిస్తానని బీఆర్ఎస్ పేరుతో డ్రామాలాడడం సిగ్గుచేటని విమర్శించారు. బంగారు తెలంగాణ అంటూ అప్పుల తెలంగాణగా మార్చారని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాంగ్రెస్కే ఎలా సాధ్యమైందో బంగారు తెలంగాణ కూడా కాంగ్రెస్తోనే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, పల్లెబోయిన చంద్రం బోజెడ్ల సత్య నారాయణ, బిక్షపతి రాథోడ్, గజ్జెలి వెంకన్న, కళంగి కనకరాజు, గడ్డికొప్పుల ఆనందరావు, ఏసబోయిన శ్రీశైలం, కిలారు వెంకటరమణ ,బాణాల లక్ష్మణ్, చోటేబాబా, ఎస్కె అబ్బాస్ , సయ్యద్ గౌస్, షేక్ జహీర్, గాదరి బాబు, తలారి నాగభూషణం,ముజాహిద్, అబ్దుల్ అహద్, షేక్ వసీం ఆఫీసు ఇంచార్జ్ హుస్సేన్ సతీష్ ,రఘునాథ పాలెం మండల నాయకులు భూక్యా బాలాజీ, మారం కరుణాకర్ రెడ్డి, కొంటేముక్కల నాగేశ్వర రావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

---

### ఖమ్మం డిసిసి కార్యాలయంలో నెదర్లాండ్ డెలిగేట్స్‌ను

# సన్మానించిన డిసిసిబి డైరెక్టర్ చావా వేణు



**(తిరుమలాయపాలెం-విజయం న్యూస్):** రాబో బ్యాంక్ నెదర్లాండ్, మాస్టర్ కార్డ్(యు.ఎస్.ఎ) బేయర్ జర్మనీ భాగస్వామ్యంతో వ్యవసాయ మార్పిడి ప్లాట్ ఫాం ద్వారా ప్రాథమిక సహకార సంఘాలను ఎఫ్.పి.సి లను అభివృద్ధి చేయడానికి ఓ ప్రాజెక్టును ప్రతిపాదించారు. ప్రాథమికంగా కరీంనగర్, ఖమ్మం, హైదరాబాద్, వరంగల్ నందు ఈ ప్రాజెక్టును చేపట్టాలని ప్రతిపాదించారు. ఈనెల6 జరిగిన బోర్డు సమావేశంలో ఆమోదించారు. ఈ సందర్భంగా ఖమ్మం డిసిసిబి కార్యాలయానికి వచ్చిన నెదర్లాండ్ డెలిగేట్స్ ను డిసిసిబి డైరెక్టర్ చావా వేణు ను సన్మానించారు. ఈ సందర్భంగా డిసిసిబి డైరెక్టర్ చావా వేణు మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ప్యాక్స్ మరియు ఎఫ్.సి.పి లు ఇన్ పుట్ (విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయ ఉత్పత్తులు) సేకరణ మరియు మార్కెటింగ్ చేయుటకు నిర్దిష్ట వాతావరణ సలహాలను ఇచ్చుటకు మరియు ఇతర సేవల కొరకు ఉపయోగపడుతుందన్నారు. ఇన్ పుట్ క్రెడిట్, లాజిస్టిక్స్ మరియు ఇన్సూరెన్స్ పథకాలను పొందుటలో తెలంగాణ రైతులకు మద్దతు ఇవ్వడం, వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్ చేయుటకు మరియు వాటి యొక్క విలువలను పెంచడం, రైతుల యొక్క నికర ఆదాయాన్ని పెంచడం, సమర్థవంతమైన పర్యవేక్షణ ద్వారా బ్యాంకులకు కలిగే రిస్కును తగ్గించుటకు మరియు సకాలంలో చెల్లింపులను చేయుట జరుగుతుందన్నారు.




విలేకర్లు కావలెను

www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది

అతితక్కువ కాలంలో సంచలన కథనాలతో
నిఖార్సైన వార్తలతో ఏపార్టీకి, ప్రభుత్వాని కొమ్ముకాయకుడా
ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న
విజయం దిన పత్రికలో పనిచేసేందుకు
మండల, నియోజక వర్గ స్థాయిలో సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత,
ఓర్పు నేర్పు కలిగి, అవినీతి అక్రమాలకు దూరంగా ఉండాలి.
యాడ్స్ టార్గెట్ లేవు.. యాడ్స్ ఇచ్చేవారికి అత్యధిక కమీషన్.
అసక్తి గల వారు సంప్రదించగలరు.
hanumananjaiah@gmail.com
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం

ఖాళీల వివరాలు :
ఖమ్మం టౌన్, ఖమ్మం రూరల్, ఖమ్మం క్రైమ్,
ఖమ్మం వ్యవసాయం, క్రీడల విభాగం
నేలకొండపల్లి, రఘునాధపాలెం,
కొణిజర్ల, మధిర, చింతకాని,
బోనకల్, ముదిగొండ,
ఎర్రుపాలెం, సత్తుపల్లి, పెనుబల్లి,
వేంసూర్, వైరా, జూలూరుపాడు,
ఆర్సీఇన్‌చార్జ్‌లు: వైరా, పాలేరు, ఖమ్మం, మధిర.

సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు,
నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక
ఆహ్వానం పలుకుతోంది. భద్రాద్రి- కొత్తగూడెం జిల్లాలో
పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు
అసక్తి గల వారు సంప్రదించగలరు.

ఖాళీల వివరాలు
కొత్తగూడెం టౌన్, కొత్తగూడెం రూరల్, లక్ష్మీదేవిపల్లి,
జూలూరుపాడు, సుజాతనగర్, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి,
పాల్వంచ టౌన్, పాల్వంచ రూరల్, దమ్మపేట,
భద్రాచలం టౌన్, భద్రాచలం రూరల్,
దుమ్ముగూడెం, చర్ల, పినపాక, కరకగూడెం,
ఆళ్లపల్లి, గుండాల, ఇల్లందు టౌన్, ఇల్లందు రూరల్,
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు:
కొత్తగూడెం,భద్రాచలం, ఇల్లందు

సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565, 9010423030.

vijayam_daily vijayam_telugu vijayam_news విజయం

# కొత్తగూడెంలో ఘనంగా సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు

**(కొత్తగూడెం-విజయం న్యూస్):** కొత్తగూడెం నియోజకవర్గం టిపిసిసి సభ్యులు మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు సూచనల మేరకు కొత్తగూడెం నియోజకవర్గం టిపిసిసి సభ్యులు, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ జేబీ శౌరి అధ్యక్షతన కొత్తగూడెం రైల్వే స్టేషన్ పరిధిలో కొత్తగూడెం



నియోజకవర్గలో నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ పాల్గొని భారీ కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ సోనియా గాంధీ పుట్టినరోజు కానుకగా హిమాచల్ ప్రదేశ్ ప్రజలు ఇచ్చిన కానుక నేడు భారతదేశానికి కాంగ్రెస్ పార్టీ యొక్క ఆవశ్యకతను తెలియజేసిందన్నారు... 60 ఏళ్ల కల సహకారం అవ్వాలన్న ఉద్దేశంతో తన పుట్టినరోజు కానుకగా ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చి తెలంగాణ ఇచ్చిన తెలంగాణ తల్లి సోనియా గాంధీని రాజకీయాలలో గెలుపే ధ్యేయంగా కొన్ని పార్టీలు నీచమైన హేయమైన రాజకీయాలు చేస్తున్న సందర్భంలో ఇచ్చిన మాటకు కట్టుబడి పార్టీ ఓటమిపాలైన ప్రజల ఆకాంక్ష ధ్యేయంగా పాటుపడినటువంటి మహనీయురాలు శ్రీమతి సోనియా గాంధీని తెలియజేశారు...

ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ మోతుకూరి ధర్మారావు, 29వ వార్డు కౌన్సిలర్ తంగెళ్ల లక్ష్మణ్, గరీబ్ పేట ఎంపీటీసీ కసనబోయిన భద్రం, కొత్తగూడెం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గద్దం రాజశేఖర్, కాంగ్రెస్ మైనారిటీ నాయకులు మహమ్మద్ గౌస్, షేక్ షబానా, షేక్ షకీల్, ఓబీసీ సెల్ నాయకులు సంగు యాలాద్రి, రామగిరి లక్ష్మణాచారి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు హరి సింగ్, పాల్వంచ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కాపా శ్రీనివాస్, కొత్తూరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బానోత్ కొటేషన్ నాయక్, పాల్వంచ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హెచ్ మధు, పాల్వంచ మండల యువజన అధ్యక్షుడు ముఖ్య గిరిప్రసాద్, విద్యార్థి జిల్లా నాయకుడు అజ్మీర సురేష్ నాయక్, సందీప్, షాను, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాముల అన్నదానానికి వితరణ

## నూతన చర్చి ప్రారంభం వేడుకల్లో పాల్గొన్న భారాస నాయకులు

**కారేపల్లి డిసెంబర్9 (విజయం న్యూస్):** కారేపల్లి మండలం భాగ్యనగర్ తండా(బొడ్రాస్ కుంట) ఆంజనేయ స్వామి ఆలయంలో అయ్యప్ప స్వాముల నిత్య అన్నదాన కార్యక్రమానికి వైరా శాసనసభ్యులు లావుడియ రాములు నాయక్, తెలంగాణ రాష్ట్ర ఇన్కమ్ టాక్స్ కమిషనర్ లావుడియ



జీవన్ లాల్‌ల సూచన మేరకు శుక్రవారం మండల అధ్యక్షుడు తోట కూరి రాంబాబు(25కేజీల బియ్యం), మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న(2016 రూపాయలు), వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు (25 కెజిల బియ్యం), తోడితలగూడెం ఎంపీటీసీ పెద్దబోయిన ఉమశంకర్ (2016 రూపాయలు), యువజన నాయకులు భూక్య రాంకిషోర్ నాయక్ కత్తి స్వామి(25కేజీల బియ్యం), మండల మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్ కె గౌస్ పాషా(25కేజీల బియ్యం), యూత్ మండల ఉపాధ్యక్షుడు గుగులోత్ హరు(25కెజిల బియ్యం) వితరణ చేశారు. అనంతరం జైత్రాం పంచాయితీలో నూతన ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వాంకుడోత్ జగన్ నాయక్, స్థానిక సర్పంచ్ ఇస్లావత్ సుజాత బన్సీలాల్, స్థానిక ఎంపీటీసీ అలోత్ ఈశ్వరి నందరాజ్, దిశా కమిటీ సభ్యులు తోడితలా గూడెం సర్పంచ్ బానోత్ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు వాంకుడోత్ సక్రు, నాయకులు వాంకుడోత్ బాబా, చినుముల నాగేంద్ర బాబు, గుగులోత్ లాలు, స్వాములు భూక్య కిషన్ గురు స్వామి, గుగులోత్ కుమార్ గురు స్వామి, గుగులోత్ నాగేష్ గురు స్వామి, గుగులోత్ హాతీరామ్(జిత్త), సపవత్ రవి గురుస్వామి, రాజు స్వామి, రాజు స్వామి, గుగులోత్ నాగేష్ స్వామి, బానోత్ శ్రీను స్వామి తదితరులు పాల్గొన్నారు.



# కల్లూరులో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు

- **జై కెసిఆర్,జై భారత్ అని నినాదించిన.. ఎమ్మెల్యే సండ్ర సైన్యం**
- **బాణాసంచా కాల్చి, స్వీట్స్ పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు**

**కల్లూరు డిసెంబర్09 (విజయం న్యూస్):** తెరాస పార్టీని బిఆర్ఎస్ పార్టీగా గుర్తిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం అనుమతులు జారీ చేస్తూ జాతీయ పార్టీగా గుర్తించిన సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆదేశాల మేరకు బిఅర్ఎస్ మండల పార్టీ,యూత్ కమి టీ ఆధ్వర్యంలో కల్లూరు మెయిన్ సెంటర్ లో బాణాసంచా కాల్చి,స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు మాట్లాడుతూ..తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ టిఆర్ఎస్ పార్టీని బిఆర్ఎస్ పార్టీగా మారుస్తూ దేశ రాజకీయాల్లో తెలంగాణ ప్రముఖ భూమిక పోషించే విధంగా కీలక నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి కెసిఆర్‌కి శుభ్కాంక్షలు తెలియజేస్తూ..ఇకపై టిఆర్ఎస్ ను బిఅర్ఎస్ పార్టీగా వాడుకలోకీ తీసుకురావాలని బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.

బిఆర్ఎస్‌ను తెలంగాణతో పా టు విస్తరించే విధంగా తెలంగాణ అది నాయకత్వం చేసే కృషిలో తెలంగాణ గ్రామ స్థాయి వరకు సమిష్టిగా కృషి ఉండాలని కాంక్షించా రు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి ఇస్మాయిల్,కమ్లి, మండల యూత్ అధ్యక్షులు పెదకంటి రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, సర్పంచ్ గంగవరపు శ్రీనివాసరావు,అజ్మీర జమలయ్య,బైర్ల కాంతారావు,చారుగుండ్ల సందీప్,బానోత్ బాలు,బొక్కా వెంకటేశ్వర్లు, బానొత్ కృష్ణ,కిరణ్,ఏనుగుల అంజి,మోర్తాల పిచ్చిరెడ్డి,గంధం వీరబాబు,త%శీ%డు రాములు, రాయల సుందర్ రావు,ఖంభంపాటి పుల్లాచా రి,బొల్లేపోగు రవి తదితరులు పాల్గొన్నారు.



తుడుం దెబ్బ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు వర్సా శ్రీనివాస్..



ప్రధాన కార్యదర్శిగా పూణెం శ్రీనివాస్

# తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులుగా వర్సా శ్రీనివాస్

**మణుగూరు డిసెంబర్ 9 (విజయ న్యూస్):** శుక్రవారం మణుగూరు మండలంలోని స్థానిక పద్మశాలి భవన్ లో జరిగిన ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా కమిటీ సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిలుగా తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంపుడి వెంకటేశ్వర్లు, పాల్గొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీని ఎన్ను కోవడం జరిగిందన్నారు. జిల్లా అధ్యక్షులుగా వర్సా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా పూనం శ్రీనివాసలను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఉపాధ్యక్షులుగా పూనం సూర్య నారాయణ, వజ్రా ఎర్రయ్య, తంగేళ్ల బ్రహ్మయ్య, ఈసం కృష్ణ , సహాయ కార్యదర్శిగా దుగ్గారపు వీరభద్రం, కార్యదర్శిగా మోకాళ్ళ కన్నయ్య , కోశాధికారిగా ఈసాల రామచంద్రు, ప్రచార కార్యదర్శిగా పూనమ్ వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులుగా వర్సా పుల్లయ్య, కల్తీ మల్లయ్య ,సువర్ణ బాక కిషన్ రావు, వెనుక మంగయ్య, లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు, ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వర్సా శ్రీనివాస్ మాట్లాడుతూ... పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని 1/70చట్టాన్ని అమలు చేయాలని ఇల్లు లేని ప్రతినిరుపేదకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించి ఇవ్వాలని జీవో నెంబర్ 3 అమలు చేయాలని పలు తీర్మానాలు చేయడం జరిగిందన్నారు. మణుగూరులో జరుగుతున్న అక్రమ ఇసుక వ్యాపారం అరికట్టాలని లేనియెడల తుడుందెబ్బ ఆధ్వర్యంలో దశలవారీగా ఉద్యమాలు చేపట్టి గిరిజనుల సమస్యలపై పోరాటాలు చేపడుతామన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

**ఏన్కూరు, డిసెంబర్ 9(విజయం న్యూస్):** టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. కేంద్ర ఎన్నికల సంఘం బిఆర్ఎస్ పార్టీని ఆమోదించిన సందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. అనంతరం మండల అధ్యక్షుడు సురేష్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర



ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు బిఆర్ఎస్ పార్టీని ప్రకటించిన సందర్భంగా వైరా ఎమ్మెల్యే రాములు నాయక్, జిల్లా పార్టీ అధ్యక్షులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఆదేశాల మేరకు పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించామని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేస్తూ, రాబోవు ఎన్నికలలో పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్య లాలు నాయక్, రైతుబంధు అధ్యక్షులు మేడా ధర్మారావు, పార్టీ ఉపాధ్యక్షుడు మైసారావు, నాయకులు నల్లమల శివకుమార్, గిద్దగిరి సత్యనారాయణ, వర్ధబోయిన శ్రీను, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జెర్రిపోతుల సుందర్ రావు, బొల్లెపోగు నరసింహారావు, బోడ వినోద్, గుగులోతు ప్రసాద్, జోగా గురవయ్య, భూక్య బాలాజీ, భానోత్ శ్రీకాంత్, పూనం కృష్ణ, పటాన్ మజీద్ ఖాన్, భూక్య చందులాల్, రోశయ్య, సెభాష్టియన్, తంబళ్ల రవి, పాపారావు, బాబు, విజయరావు, సుధాకర్, షేక్ బాజీ, వినోద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నేడు యూనిసెఫ్ బాలసభ

**అశ్వాపురం, డిసెంబర్ 9, (విజయం న్యూస్):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో యూనిసెఫ్ వారి ఆధ్వర్యంలో శనివారం జరిగే 8 నుంచి 18 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలలచే నిర్వహించు 3 వ బాల సభ కు ప్రజాప్రతినిధులు అధికారులు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల, కళాశాల, ప్రిన్సిపాల్, ప్రధానోపాధ్యాయులు, కరెస్పాండెంట్స్ స్కూల్, జూనియర్, డిగ్రీ (మొదటి సంవత్సరం )కాలేజీ విద్యార్థిని విద్యార్థులు ఉదయం 10:30 గంటలకు ప్రతి ఒక్కరూ సకాలంలో హాజరు కాగలరని అశ్వాపురం గ్రామపంచాయతీ కార్యదర్శి కృష్ణ చైతన్య శుక్రవారం కోరారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణి చేయనున్న ఎమ్మెల్యే రాములు నాయక్



**కారేపల్లి డిసెంబర్9 (విజయం న్యూస్):** కారేపల్లిలోని వై.ఎస్.ఎన్ గార్డెన్ నందు శనివారం వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమానికి హాజరవుతారని తెలిపిన భారత రాష్ట్ర సమితి పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు తోటకూరి రాంబాబు అజ్మీర వీరన్నలు తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి మండల ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు హాజరుకావాలని తెలిపారు.

## షెటిల్ టోర్నమెంట్ ప్రారంభించిన జడ్పీటీసీ శ్రీలత

- **రేగా కాంతారావు ఆదేశాల మేరకు రేగా యూత్ ఆధ్వర్యంలో నిర్వహణ**

**బూర్గంపహాడ్, డిసెంబర్ 09(విజయం న్యూస్):** సారపాక బ్రిలియంట్ స్కూల్ లో రేగా యూత్ ఆధ్వర్యంలో ఖాధర్ ఆధ్వర్యంలో షటిల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతా రావు ఆదేశాల మేరకు ముఖ్యఅతిథిగాహాజరై షటిల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండల జడ్పిటిసి కామారెడ్డి శ్రీలత విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు విద్యార్థులకు చదువుతోపాటు




క్రీడలకు కూడా ముఖ్యమని వివరించారు, క్రీడల వలన మానసిక ఉల్లాసం శరీరక దృఢత్వము, కలుగుతుందని వివరించారు అన్ని క్రీడల్లో ముందంజలో ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమం సారపాక టౌన్ ప్రెసిడెంట్ కొనకంచి శ్రీను,ఐటీసీ టీఆర్కేవిస్వి అధ్యక్షుడు సాని కొమ్ము శంకర్ రెడ్డి, సారపాక టౌన్ యూత్ ప్రెసిడెంట్ సోము లక్ష్మి చైతన్య రెడ్డి కనక చారి, గుల్ మహమ్మద్ తదితరులు పాలుగోన్నారు.

## సోనియ జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

**బూర్గంపహాడ్, డిసెంబర్ 09(విజయం న్యూస్):** సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా పినపాక నియోజకవర్గం. శిబిరంలో రాష్ట్ర కాంగ్రెస్ దిగ్గజాలు,ప్రఖ్యాతుల నోటా



"పినపాక గాంధీ" అంటూ ప్రసంశ. హైదరాబాద్ మెగా రక్తదాన శిబిరంలో పినపాక నియోజకవర్గం నుండి 50 మంది తన అనుచర సైన్యంతో వెళ్లిన నేపథ్యంలో ప్రత్యేకించి విజయ్ గాంధీతో ముచ్చటించిన రేవంత్ రెడ్డి. అలాగే శిబిరం మొత్తంలో కూడా అక్కడి లోకల్ టీం కంటే అత్యధిక మొత్తంలో ఔటర్స్ గామన పినపాక యువత తోడ్పాటు అందించడం, రక్తదానంలో పాల్గొనడంపై ప్రత్యేకంగా చేయిస్తూ ప్రశంసించిన రేవంత్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ దిగ్గజాలు.





## పాత్రికేయుల సంక్షేమమే టీయూడబ్ల్యూజే లక్ష్యం

- **టీయుడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా గౌరవ అధ్యక్షులు చంద్ర...**

**మణుగూరు, డిసెంబర్ 09 (విజయం న్యూస్):** పాత్రికేయుల సంక్షేమమే టియుడబ్ల్యూజే టీజేఎఫ్ లక్ష్యమని ఆ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు.. అక్రిడేషన్ కమిటీ సభ్యులు చంద్ర నరసింహా రావు అన్నారు. శుక్రవారం మణుగూరు వేణు రెస్టారెంట్ మినీ ఫంక్షన్ హాల్ లో జరిగిన టి యు డబ్ల్యూ జే టీజేఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి జిల్లా నాయకులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో చంద్ర మాట్లాడుతూ అధికార పార్టీకి అనుబంధంగా ఉన్న టియుడబ్ల్యూజే టీజేఎఫ్ పాత్రికేయుల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నారు. గతంలో జర్నలిస్ట్ యూనియన్లు ఏవి సాధించని ఎన్నో హక్కులను టియుడబ్ల్యూజే టీజేఎఫ్ సాధించుకుందన్నారు. అనారోగ్యంతో ఉన్న పాత్రికేయులకు.. మృతి చెందిన పాత్రికేయుల కుటుంబాలకు టీయూడబ్ల్యూ టీజేఎఫ్ అండగా నిలబడిందన్నారు. టియుడబ్ల్యూజే టీజేఎఫ్ సంఘం బలోపేతానికి పాత్రికేయులంతా ఐక్యంగా శ్రమించాలన్నారు. అనంతరం టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు రవి మాట్లాడుతూ ఐకమత్యమే మహాబలం అన్నారు. చైతన్యవంతులైన పాత్రికేయులంతా కలిసికట్టుగా ఉంటూ సామాజిక అభివృద్ధికి పాటుపడాలన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే పనిలో ముందు నిలవాలన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజా సంక్షేమానికి బాటలు వేయాలన్నారు. అనంతరం జిల్లా నాయకులు లక్ష్మణ్ అఫ్జల్ షఫీ శ్రీహరి తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) మణుగూరు సబ్ డివిజన్ అధ్యక్షులు మాచర్ల శ్రీనివాస్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు వన్నెం కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి హాజరైన పాత్రికేయులంతా సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నారు.

## సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన

- **ఎంపీ ల్యాడ్స్ నుంచి రూ.5 లక్షలు మంజూరు చేసిన నామ**

**ఖమ్మం(ముదిగొండ), డిసెంబర్ 9(విజయం న్యూస్):** ముదిగొండ మండలం కమలాపురం బీసీ కాలనీలో ఎంపీ నామ నాగేశ్వరరావు ఎంపీ ల్యాడ్స్ నిధులతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డుకు కమలాపురం ఎంపీటీసీ దేవరపల్లి ఆదినారాయణ శుక్రవారం శంకుస్థాపన చేశారు. బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు గతంలో గ్రామ పర్యటనకు వచ్చిన సందర్భంలో ప్రజా ప్రతినిధులు చేసిన విజ్ఞప్తి మేరకు తన ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి సిమెంట్ రోడ్డు నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేశారు. అడిగిన వెంటనే సిమెంట్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం పట్ల గ్రామస్తులు, రజక కాలనీవాసులు, ఎంపీటీసీ ఆదినారాయణ తదితరులు ఎంపీ నామ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాపురం సర్పంచ్ వల్లూరి వరలక్ష్మి, ముదిగొండ విశాల పరపతి సొసైటీ డైరెక్టర్ వనం ప్రదీప్త చక్రవర్తి, ఉప సర్పంచ్ శీలవసాని వెంకన్న, గ్రామ పంచాయతీ కార్యదర్శి రజిని, మాజీ ఎంపీటీసీ వల్లూరి భద్రారెడ్డి,



వార్డ్ సభ్యులు పందిరి అంజయ్య, పాతకోటి ఉపేందర్, గ్రామ కో ఆప్షన్ సభ్యులు వాక వెంకటేశ్వర్ రెడ్డి, గ్రామ పెద్దలు ఇలవల పుల్లా రెడ్డి, మట్టా బాబురామిరెడ్డి, మరికంటి రాములు, ఎండి సలాం, మరికంటి సైదులు, పులుసు సీతారాములు, ఎస్.కె జబ్బార్ చట్టు తిరపయ్య తదితరులు పాల్గొన్నారు.

## జీళ్ళచెరువులో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన

- **నాలుగేళ్లుగా ప్రారంభం కానీ పనులు**
- **ఆంద్ర గుత్తేదారుడు మధ్యలో వదిలేయడంతో పెండింగ్**
- **కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన వార్డు సభ్యుడు పెండ్ర అంజయ్య**
- **పాత టెండర్ రద్దు..కొత్త టెండర్ కు ఆహ్వానం**
- **పనులకు శంకుస్థాపన చేసిన సర్పంచ్, డీసీసీబీ డైరెక్టర్**

**(కూసుమంచి-విజయం న్యూస్):** కూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు టూ చేగొమ్మ బీటి రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి చొరవతో పునః ప్రారంభమవుతున్న పనులకు సర్పంచ్ కొండా సత్యం, డీసీసీబీ డైరెక్టర్ శేఖర్ శంకుస్థాపన చేశారు. గతంలో ఈ పనులను ఆంధ్ర గుత్తేదారునికి అప్పగించగా, ఆయన వద్ద నుంచి స్థానిక నాయకుడు సబ్ కాంట్రాక్ట్ తో మట్టి పనులు చేయగా, అట్టి విషయంలో కొంత సమస్య ఏర్పడింది. దీంతో ఆ పనులు నిలిచి పోయాయి. నాలుగేళ్ళు గడిచిన పనులు చేయడంలో ఆలస్యమవుతున్న తరుణంలో ఆ ఏరియా వార్డు సభ్యుడు పెంద్ర అంజయ్య, సదరు ఆంధ్ర గుత్తేదారుడుకి పలుమార్లు విన్నవించుకున్న అధికారులు, గుత్తేదారుడు స్పందించకపోవడంతో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. దీంతో స్పందించిన కలెక్టర్ వి.పి. గౌతమ్ కూసుమంచి ఎంపీడీవోకు నివేదించారు. కాగా రంగంలోకి దిగిన ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి,ఈ ఎంపీవో రామచంద్రయ్య విచారణ చేసి సమగ్ర సమాచారాన్ని కలెక్టర్ కు పంపించారు. దీంతో ఆయన పాత టెండర్ ను రద్దు చేసి కొత్త టెండర్ కు పిలవాలని సంబంధిత అధికారులకు సూచించారు.దీంతో సంబంధిత శాఖాధికారులు కొత్త టెండర్ కు పిలిచారు. ఆ టెండర్ ను ఓ కాంట్రాక్టర్ దక్కించుకోగా ఆ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. దీంతో రెండు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అయితే ఆ రోడ్డు కోసం మట్టి పనులు చేసినా సబ్ కాంట్రాక్టర్ సంబంధించి రూ.20లక్షల నష్టం జరిగినట్లు తెలుస్తోంది. ఆ డబ్బు పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఇస్తానని చెప్పినట్లు సర్పంచ్ కొండా సత్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గోపి మల్లేశం, గ్రామ ఉపసర్పంచ్ గోపి హరినాథ్, గ్రామ ఎంపీటీసీ ఉమా శ్రీనివాసరావు, పార్టీ మండల బీసీ సెల్ ఉపాధ్యక్షుడు కుమ్మరి కుంట్ల



వీరబాబు, చేగమ్మ సొసైటీ డైరెక్టర్ వెంకన్న, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండ ఉపేందర్, అయితగాని రామకోటి, కుమ్మరికుంట్ల సత్యం, కుమ్మరి కుంట్ల వీరభద్రం, గుద్దటి భీష్మ, కత్తి నాగరాజు, గోపి రోశయ్య, గోగుల అంజయ్య, అయితగాని జయమ్మ, కుమ్మరి కుంట్ల నాగమణి, మండవ కృష్ణకుమారి, అయితగాని కోటయ్య, గోపి సీతారాములు, గుద్దటి ఉపేందర్ గ్రామ ప్రజలు, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

Visit on web site : www. vijayamdaily.com ఉమ్మడి ఖమ్మం జిల్లా vijayam_daily vijayam_telugu vijayam_news విజయం

కేంద్రంలో అధికారంలోకి వచ్చేది

# బిఆర్ఎస్ మాత్రమే....

- భారత్ రాష్ట్ర సమితి పార్టీ గుర్తింపు పట్ల హర్షం....

**మణుగూరు రూరల్ డిసెంబర్ 9(విజయం న్యూస్):** ఈరోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల. చంద్రశేఖర్ రావు హైదరాబాద్ లో భారత్ రాష్ట్ర సమితి పార్టీ జండా ఎగురవేసి జాతీయ పార్టీ ని ప్రారంభం చేయడం పట్ల మణుగూరు



మండలం ఎం పి టి సి లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపూడి. కోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సంక్షేమ ఫలాలు ఏవిదంగా పొంది అనుభవించరో ఆవిధంగా దేశంలో ఉన్న ప్రజలు అందరికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందాలని కే సి ఆర్ గారు బి ఆర్ యస్ పార్టీ ప్రారంభం చేశారో ఆయన అడుగుజాడల్లో, ప్రభుత్వవిప్, ఎం ల్ ఏ రేగా. కాంతారావు నాయకత్వం లో మనం అందరం కలిసి పనిచేసి ఈదేశం లో బి జె పి పార్టీ కి ప్రత్యేమ్నాయ శక్తి గా ఎదిగి నరేంద్ర మోడీ సర్కార్ ను గద్దె దింపాలని కోరారు, ఒక్క గుజరాత్ లో తప్ప దేశం లో ఈ సారి జరిగిన ఉప ఎన్నికలు లో బి జె పి ఎక్కడ గెలవలేదని, భవిష్యత్ లో గెలుపు లేదని గుడిపూడి. కోటేశ్వరరావు జోష్యం చెప్పారు. ఈ సమావేశం లో ఎం పి టి సి లు తాటి. సరిత, బేగా. రమ్య, కణితి. బాబురావు, జావేద్ పాషా పాల్గొన్నారు.

# టీవీజేఏ అధ్యక్షుడిగా నాగరాజు

- రాష్ట్ర నాయకుల సమక్షంలో ఏకగ్రీవ ఎన్నిక

**ఖమ్మం, డిసెంబర్, 9(విజయం న్యూస్):** తెలంగాణ వీడియో జర్నలిస్టు అసోసియేషన్ (టీవీజేఏ) ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా సీహెచ్. నాగరాజు తిరిగి ఎన్నికయ్యారు. ఆయనతో పాటు ప్రధాన కార్యదర్శిగా ఎస్.కె. ఫయాజ్, కోశాధికారి గా మంద శరత్ ఎన్నికయ్యారు. వీరితో పాటు ఉపాధ్యక్షుడుగా గడ్డం సతీష్,



సహాయ కార్యదర్శిగా రంగా నాగేశ్వరరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
టీవీజేఏ రాష్ట్ర అధ్యక్షులు వనం నాగరాజు, ప్రధాన కార్యదర్శి నందూరి హరీష్ , మాజీ అధ్యక్షులు తీగుళ్ల శ్రీనివాస్ ల సమక్షంలో టీవీజేఏ విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం స్థానిక డీపీఆర్సీ భవనంలో జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీని టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, సయ్యద్ ఇస్మాయిల్ అభినందించి శాలువాతో సత్కరించారు. డిసెంబర్ 18వ తేదీన ఖమ్మంలో నిర్వహిస్తున్న టియుడబ్ల్యూజే ఉమ్మడి జిల్లా మహాసభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. టీవీజేఏ నూతన కమిటీ సభ విజయవంతానికి కృషి చేయాలని కోరారు. సమావేశంలో టీయూడబ్ల్యూజే ఉపాధ్యక్షులు వెన్నబోయిన సాంబశివరావు, చిర్రా రవి, బొల్లం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు బస్సు పాస్‌లు పంపిణీ చేసిన సర్పంచ్ మర్రి



**అశ్వాపురం, డిసెంబర్ 9,(విజయం న్యూస్):** మండలంలోని మొండికుంట గ్రామంలో శుక్రవారం సర్పంచ్ మర్రి మల్లారెడ్డి అధ్వర్యంలో వికలాంగులకు టిఎస్ఆర్టిసిద్వారా ఉచిత బస్ పాస్ లు పంపిణీ చేశారు. ప్రతి ఒక్క వికలాంగులు రూపాయలు 50 చెల్లించి ఒక సంవత్సరం బస్ లో ప్రయాణం చేయడానికి ఉచితంగా బస్ పాస్ ప్రతి ఒక్కరికీ ఇవ్వడం జరిగింది. వికలాంగులు కట్టే రూపాయలు 50 కూడా అందరియి కలిపి సర్పంచ్ మర్రి మల్లారెడ్డి స్వంతంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎస్ఆర్టిసి మణుగూరు డిపో మేనేజర్ టీ స్వామి, ఆర్టీసీ సిబ్బంది, వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

# "బిఆర్ఎస్ పార్టీ" అవతరించిన సందర్భంగా మండలం కేంద్రంలో సంబరాలు

**తిరుమలాయపాలెం, డిసెంబర్ 9 (విజయం న్యూస్):** తిరుమలాయ పాలెం మండల కేంద్రంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర సమితి జాతీయ పార్టీగా బిఆర్ఎస్ పార్టీ అవతరించిన సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాషబోయిన వీరన్న ఆధ్వర్యంలో కార్యకర్తలు భారీగా హాజరై బాణా సంచా, టపాసులు కాల్చి సంబరాలు జరిపారు ఈ సందర్భంగా భాషబోయిన వీరన్న మాట్లాడుతూ ఉద్యమాలతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్ర సమితి ఈరోజు దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కొరకు కేసిఆర్ నాయకత్వంలో (బిఆర్ఎస్) భారత రాష్ట్ర సమితిగా ఏర్పడి దేశంలోని సమస్యలు పరిష్కరించడం కొరకు బిఆర్ఎస్ పార్టీగా అవతరించి అన్ని రాష్ట్రాలలో బిజెపి వ్యతిరేక పార్టీలతో కలిసి పోటీ చేసి కేంద్రంలో అధికారాన్ని చేపట్టి దేశానికి దేశ ప్రజలకు



రైతులకు న్యాయం చేయాలని రాష్ట్రంలో అమలుపరుస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను దేశంలో అమలుపరచుటకు మహానేత కేసీఆర్ సంకల్పించారని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రైవేటీకరణ తప్పుడు నిర్ణయాలతో ప్రజలు రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అట్టి సమస్యలను పరిష్కరించడం కొరకు కెసిఆర్ భారత రాష్ట్ర సమితి పార్టీ పెట్టవలసి వచ్చిందని ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు బి.వీరన్న పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో డిసిజిబి సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ తిరుమలాయపాలెం సోసైటీ చైర్మన్ చావ వేణుగోపాలకృష్ణ, వైయస్ చైర్మన్ చామకూరి రాజు, మండల ఉపాధ్యక్షుడు మల్లారపు శ్రీధర్ తిరుమలయపాలెం మండల లోని గ్రామ అధ్యక్ష కార్యదర్శులు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 18న ఖమ్మంలో టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) మహాసభ

- ఉమ్మడి జిల్లాల జర్నలిస్టులు భారీగా తరలిరండి
- ఉమ్మడి ఖమ్మం జిల్లా జర్నలిస్టుల సన్నాహక సమావేశంలో ఆకుతోట ఆదినారాయణ

**ఖమ్మం, డిసెంబర్ 9(విజయం న్యూస్):** ఈ నెల 18న తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే, టీజేఎఫ్) ఉమ్మడి ఖమ్మం జిల్లా మహాసభలను నిర్వహిస్తున్నామని, ఈ సభలకు జర్నలిస్టులు సంఘం రాష్ట్ర నాయకులు, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరావు, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, నగర మేయర్ పూనకోలు నీరజ, జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ ఇతర ప్రజాప్రతినిధులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ సభల విజయవంతం కోసం వివిధ విభాగాలకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డిసెంబర్ 18 ఆదివారం ఉదయం 10



భారీగా తరలిరావాలని యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ పిలుపునిచ్చారు. ఖమ్మం డిపిఆర్సి భవనంలో శుక్రవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా జర్నలిస్టుల సన్నాహక సమావేశం యూనియన్ ఉపాధ్యక్షులు వెన్నెబోయిన సాంబశివరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో టి యుడబ్ల్యూజే (టిజిఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ... ఉమ్మడి ఖమ్మం జిల్లాల జర్నలిస్టులు 18న ఖమ్మం ఎస్ఆర్ గార్డెన్‌లో జరిగే సభలకు భారీగా తరలిరావాలన్నారు. మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ సారధ్యంలో ఏర్పాటైన జర్నలిస్టుల యూనియన్ అనేక సంక్షేమ పథకాలను వెలుగులోకి తీసుకువచ్చి ప్రభుత్వ సహకారంతో వారికి అండగా నిలుస్తుందని అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, సంక్షేమాభివృద్ధి కోసం యూనియన్ నిరంతరం పాటుపడుతుందని తెలిపారు. 18న జరిగే ఉమ్మడి జిల్లాల మహాసభలలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సాగర్ తో పాటు గంటల నుండి జరిగే ఈ సభలకు జర్నలిస్టులు సకాలంలో హాజరు కావాలని ఆకుతోట ఆదినారాయణ పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, జిల్లా నాయకులు జిల్లా మహాసభల వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇస్మాయిల్, ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, చిర్రా రవి, ప్రశాంత్ రెడ్డి, రామిశెట్టి విజేత, కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కల్లోజు శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ అధ్యక్షకార్యదర్శులు గుద్దేటి రమేష్ బాబు, షేక్ జానీ పాషా, నగర అధ్యక్షులు బాలబత్తుల రాఘవ, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షకార్యదర్శులు యలమందల జగదీష్, కరీష అశోక్, శెట్టి రజినీకాంత్, సంతోష్, ఉపేందర్, భాస్కర్, పిన్నెల్లి శ్రీనివాస్, సత్తుపల్లి డివిజన్ నాయకులు తోట కిరణ్, ఆసోతు వెంకటేశ్వరావు, యంగల సురేష్, మధిర డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు దనిశెట్టి శ్రీనివాసరావు, వినోద్, పాలేరు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు దానకర్ణ, ఉపేందర్, ఇల్లందు డివిజన్ నాయకులు శోభన్, గుర్రం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచి మండల కేంద్రంలో సంబురాలు

**(కూసుమంచి-విజయం న్యూస్):** తెరాస పార్టీని భారత్ రాష్ట్ర సమితిగా



ఎన్నికల కమిషన్ గుర్తించడంతో పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆదేశాల మేరకు కూసుమంచి మండల పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం కూసుమంచి మండల కేంద్రంలో సంబురాలు చేశారు. బాణసంచాలు కాల్చి, స్వీట్లు పంచి ఆనంద ఉత్సవాలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య, ఆసిఫ్ పాషా, డీసీసీబీ డైరెక్టర్ శేఖర్, రైతు రైతుబంధు కోఆర్డినేటర్ బానోత్ రాంకుమార్, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎస్ కె.అల్లీ,జిల్లా నాయకులు మలీడి వెంకన్న,మాజీ మండల పార్టీ అధ్యక్షులు చాట్ల పరశురాం, ఉపాధ్యక్షులు బాధవత్ రవి,ఎంపీటీసీ బజ్జూరి రామిరెడ్డి, సర్పంచులు చెన్నమోహన్, బానోత్ కిషన్ నాయక్, టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్ష కార్యదర్శి వడ్త్యా బాలకృష్ణ,పల్లెబోయిన శ్రీనివాస్, యూత్ ప్రెసిడెంట్ తంగేళ్ల బుచ్చిబాబు, ఎస్టీ సెల్ నాయకులు కోటి జాదవ్, ఎస్సీ సెల్ గోపే రాము, గ్రామ శాఖ అధ్యక్షులు కొక్కిరేణి సీతారాములు, సంద్ర బజార్, శీలం శంకర్, బానోత్ శ్రీను నాయక్, నెల్లూరి వీరభద్రం, తేజావత్ శ్రీను, నల్లమోతు శ్రీను, ఆత్మ డైరెక్టర్ అద్దంకి ఉపేంద్ర చారి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దొంగరి శ్రీను, వడ్త్యా జగిత్యా, పార్టీ కార్యకర్తలు నెమ్మని నారయ్య, పుల్లారెడ్డి, భీష్మ, ఉమేష్, నాగన్న, కందుల గోపి, చాట్ల సత్యనారాయణ, కందాళ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# కూసుమంచి ఏఎస్ఐ సుధాకర్ మృతి

- **రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి**

**(కూసుమంచి-విజయం న్యూస్):** రోడ్డు ప్రమాదంలో గాయపడిన కూసుమంచి ఏఎస్ఐ చికిత్స పొందుతూ మృతి చెందిన విషాద సంఘటన శుక్రవారం ఖమ్మం లో చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే కూసుమంచి ఏఎస్ఐగా పనిచేస్తున్న సుధాకర్ శుక్రవారం విధులకు హాజరై ఓ కేసు నిమిత్తం తిరిగి తన మోటర్ సైకిల్ పై ఇంటికి వెళ్తుండగా ఖమ్మం టౌన్‌లో సౌత్ ఇండియా షాపింగ్ మాల్ దగ్గర రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో ఏఎస్ఐ సుధాకర్ తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లూ తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న ఖమ్మం రూరల్ ఏసీపీ బస్వారెడ్డి, కూసుమంచి సీఐ కె.సతీస్, ఎస్ ఐ రమేష్, ఏఎస్ఐలు ఆసుపత్రికి వెళ్లి సుధాకర్ పార్థివ దేహాన్ని చూసి నివాళ్ళు అర్పించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు.

# మండలంలో ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**అశ్వాపురం, డిసెంబర్ 9,(విజయం న్యూస్):** అశ్వాపురం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, అధ్వర్యంలో యుపిఎ చైర్మన్ సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలును ఘనంగా జరపడంంం జరిగింది. ఈ సందర్భంగా ఓరుగంటి బిక్షామయ్య



మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ అని తెలంగాణ ప్రజలు రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె కేశవరెడ్డి, ఎంపీటీసీ బేతం రామకృష్ణ, బిసి సెల్ అధ్యక్షుడు బచ్చు వెంకట రమణ ,ఎస్సీ సెల్ అధ్యక్షుడు మచ్చా నరసింహారావు, కాంగ్రెస్ నాయకులు తూము రాఘవులు, బొల్లినేని సురేష్ , పదం నరసింహారావు, చంచల రాము, బొల్లం ఐలయ్య, మాదినేని నరసింహారావు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నరసమ్మకు నివాళులు అర్పించిన ఎంపీపీ దొడ్డ

**తల్లాడ డిసెంబర్ 10 విజయం న్యూస్:** తల్లాడ మండలం గంగదేవిపాడు గ్రామంలో రేగళ్ల నరసమ్మ (70) ఇటీవల ఆనారోగ్యంతో మరణించారు శుక్రవారం ఆమె దశ దిన కార్యక్రమానికి ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై నరసమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వీర మోహన్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దుర్గిదేవర వెంకట్ లాల్, సర్పంచులు కోసూరి వెంకట నరసింహారావు,శీలం కోటిరెడ్డి, జొన్నలగడ్డ కిరణ్ బాబు,పినపాక ఉప




సర్పంచ్ వజ్రాల రామిరెడ్డి,వీడిసి చైర్మన్‌లు దగ్గుల శ్రీనివాసరెడ్డి,బద్దం కోటిరెడ్డి,ఎస్సీ సెల్ అధ్యక్షులు కాంపాటి జమలయ్య, టిఆర్ఎస్ పార్టీ తల్లాడ టౌన్ అధ్యక్షులు జివిఆర్, ఉపాధ్యక్షులు సంఘసాని శ్రీనివాసరావు,టిఆర్ఎస్ పార్టీ నాయకులు మారెళ్ళ దేవేందర్, తోట శ్రీనివాసరావు,దిరిశాల బాబురావు,నంద్యాల పుల్లయ్య తదితరులు నరసమ్మ కు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## మధిర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**(ఖమ్మం (మధిర)-విజయం న్యూస్):** మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు చావా వేణు మాట్లాడుతూ...తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం, అరవై ఏళ్ల



తెలంగాణ పోరాటాన్ని, ఆకాంక్షను గుర్తించిన సోనియా గాంధీ గారి కృషి ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని, ఆనాడు జాతీయ సలహా కమిటీ మరియు యూపీఏ అధ్యక్షురాలిగా, జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ ,ప్రత్యేక గుర్తింపు అథారిటీ , గ్రామీణ ఉపాధి హామీ పథకం మరియు సమాచార హక్కు చట్టంతో సహా అనేక కీలక చట్టాలు మరియు ప్రాజెక్టులను అమలు చేయటంలో సోనియా గాంధీ ముఖ్యమైన పాత్ర పోషించారు అన్నారు..రాబోయే రోజుల్లో మల్లు భట్టి విక్రమార్క సారధ్యంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసి ఇందిరమ్మ, సోనియమ్మ రాజ్యం ఏర్పాటు చేస్తామని, సోనియా గాంధీ పుట్టిన రోజు తెలంగాణ మొత్తం సంతోషంతో సంబరాలు జరుపుకోవాల్సిన రోజు అని అన్నారు. కానీ సంబరాలు జరుపుకునే పరిస్థితులు తెలంగాణలో లేవని అన్నారు. ఏ ఉద్దేశాలతో సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారో, ఆ ఉద్దేశాలు నెరవేరడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రత్యేక రాష్ట్ర లక్ష్యాలు సాధించాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తపై ఉందని, ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ ఆశయాలు సాధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, మధిర మున్సిపాలిటీ కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వరరావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి, సేవాదళ్ అధ్యక్షుడు ఆదూరి శీను, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, నియోజకవర్గ ఐఎన్టీయూసీ అధ్యక్షుడు కోరంపల్లి చంటి, కాంగ్రెస్ నాయకులు నిడమనూరు వంశీ కృష్ణ, మాజీ సర్పంచ్ బొమ్మకంటి హరిబాబు, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు బిట్రా ఉద్దండయ్య, కాంగ్రెస్ నాయకులు సంపసాల రామకృష్ణ, అల్లాడి గోపాలరావు, కోటా డేవిడ్, రామారావు, ఆదిమూలం శ్రీనివాసరావు, మోదుగు బాబు, మైలవరపు చక్రి, నూరు మొహమ్మద్, ఉట్ల రాంబాబు, దోర్నాల వీరస్వామి మొదలగువారు పాల్గొన్నారు.

# కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ వేతనాలు పెంచాలి

- **ఇతర చట్టబద్ధ హక్కులు సౌకర్యాలు కల్పించాలి.**
- **ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి.**
- **ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి.**

**మణుగూరు డిసెంబర్ 9( విజయం న్యూస్):** కేజీబీవీ లలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్ వేతనాలు పెంచాలని, ఇతర చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు కల్పించాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పినపాక, కరకగూడెం కేజీబీవీ వర్కర్లతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాల నే మంచి లక్ష్యంతో కేజీబీవీ పాఠశాలలను ఏర్పాటు చేయడం, మంచి ఫలితాలను సాధించడం అభినందించదగ్గ విషయమే అయినప్పటికీ, కేజీబీవీ స్కూళ్లలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్ కు పనికి తగ్గ వేతనాలు చెల్లించకపోవడం బాధాకరం అన్నారు. ఉదయం 6 గంటలకు వచ్చి సాయంత్రం 7 గంటల దాకా పనిచేసినప్పటికీ నెలకు 9,500 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. ఇతర చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు కూడా ఏమీ అమలు కావడం లేదన్నారు. కరకగూడెం



కేజీబీవీ స్కూల్ లో ఒక స్కావెంజర్, ఒక అసిస్టెంట్ కుక్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఆ పోస్టులు భర్తీ చేయకపోవడం వలన మిగతా వర్కర్ల మీద కొంత పని భారం పడుతుందన్నారు. కావున పి ఆర్ సి నివేదిక ప్రకారం కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ వేతనాలు పెంచాలని, ఇతర చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు కల్పించాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డి. సుజాత, వి. విజయలక్ష్మి, ఎస్.రమణ, జి. చిట్టెమ్మ, బి. పద్మ, ఏ. నవిత, ఎస్. సునీత, టి. రజిత, సిహెచ్. సుజాత, వై. సరస్వతి, కే. అశ్వని, ఎస్. పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక కార్యకర్త నా సర్ పాషా కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో

# నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ

**ముఖ్య అతిథిగా పాల్గొన్న పోలవరం శాసనసభ్యులు తెల్లం బాలరాజు**

**మణుగూరు డిసెంబర్ 9( విజయం న్యూస్):** సింగరేణి కార్మిక నాయకులు తీగల వంచ నరసాపురం గ్రామస్తులు ఎస్ డి నా సర్ పాషా కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో తన తండ్రి సయ్యద్ గౌస్ జ్ఞాపకార్థం శు క్రవారం నాడు టి నర్సాపురం అంబేద్కర్ సెంటర్లో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. పోలవరం శాసనసభ్యులు తెల్లం బాలరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాషా కుటుంబ సభ్యుల సామాజిక సేవ స్ఫూర్తిదాయకమని ఆయన ప్రశంసించారు, అనంతరం నాసర్ పాషా ఆధ్వర్యంలో మండల సమ స్యలు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే బాలరాజుకి వినతిపత్రం అందజేశారు. టీ నర్సాపురం చింతలపూడి ప్రధాన రహదారి గుంతల మయం అయినదని 10 కిలోమీటర్ల ప్రయాణం సుమారు గంటసేపు పడుతోందని ఆయన పరిస్థితి వివరించడంతోపాటు టీ నరసాపురం మండల పరిధిలోని గండిగూడెం, బంధం చర్ల, రాజపోతేపల్లి, మక్కిన వారిగూడెం, బండి వారి గూడెం, అప్పలరాజు గూడెం రోడ్లు సత్వరమే బాగు చేయాలని ఎర్ర చెరువు ముంపు నివారణ కు శాశ్వత పరిష్కారం చూపాలని గండి చెరువులో ఆధునిక చాకిరేవు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని .టి నర్సాపురం డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రంలో కోరినట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే బాలరాజు కూడా సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరగా పరిష్కారం అయ్యేలా



చూస్తామని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. తమ దుప్పట్ల పంపిణీ కార్యక్రమానికి కోరిన వెంటనే కార్యక్రమంలో పాల్గొని విజయవంతం అయ్యేలా సహకరించిన స్థానిక వైసీపీ నాయకులు దేవరపల్లి సీతారామయ్యకి సర్పంచ్ మోదుగు సునందకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో టీ నర్సాపురం ప్రజా ప్రతినిధులు జడ్పిటిసి సామంత పూడి సూరిబాబు, ఎంపీపీ దార బోయిన లక్ష్మి ,టీ నర్సాపురం సర్పంచ్ మోదుగు సునంద, నాయకులు దేవరపల్లి సీతారామయ్య, కన్నం సర్వేశ్వరరావు, కటకం మల్లయ్య, మోదుగు సుధాకర్ ,మోదుగు మహేష్, నాసర్ పాషా కుటుంబ సభ్యులు హాజరబీ, అమానుల్లా,అబ్దుల్లా, షమ్మీకపూర్,తాహెరా సుల్తానా, పర్వీన్, రాము, దొంతవెంకటేశ్వర్లు, వీర్రాజు ,మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.



## తుఫాన్ ప్రభావంతో రైతుల్లో కలవరం

**ఏన్కూరు, డిసెంబర్ 9(విజయం న్యూస్):** తుఫాన్ ప్రభావంతో రైతులు కలవర పడుతున్నారు. శుక్రవారం మధ్యాహ్నం నుంచి వాన జల్లులు పడుతుండడంతో రైతులు ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఏన్కూరు వ్యవసాయ మార్కెట్లో ఆరబోసిన ధాన్యపురాశులపై రైతులు పరదాలు కప్పి ఉంచారు. గ్రామాల్లో కూడా రైతులు ధాన్యం తడవకుండా ముందు జాగ్రత్తలు తీసుకున్నారు. మరోవైపు పత్తి రైతులు ఆందోళన చెందుతున్నారు. పత్తి తీతలు ముమ్మరంగా జరుగుతున్న తరుణంలో వర్షం వస్తే దెబ్బతినే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**ఏన్కూరు, డిసెంబర్ 9(విజయం న్యూస్):** మండల పరిధిలోని శ్రీరామగిరి, మేడేపల్లి గ్రామాల్లో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏన్కూరు సొసైటీ అధ్యక్షులు



శెట్టిపల్లి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ కేంద్రాల్లో రైతులు ధాన్యాన్ని అమ్ముకొని గిట్టుబాటు ధర పొందాలని శెట్టిపల్లి వెంకటేశ్వరరావు కోరారు. కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రేగళ్ల తిరుమలరావు, సొసైటీ సీఈఓ నాగలక్ష్మి, ఏవో నరసింహారావు, రైతుబంధు మండల కన్వీనర్ మేడ ధర్మారావు, సర్పంచులు విజయ కుమారి, చిర్రా రుక్మిణి, ఎంపీటీసీ వాసిరెడ్డి వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్లు కొనకంచి వెంకటేశ్వర్లు, దోమల సామేలు, ఇంజం పుల్లయ్య, మాలోతు భామ్న నాయక్, ఏఈఓలు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏన్కూరులో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

**ఏన్కూరు, డిసెంబర్ 9(విజయం న్యూస్):** ఏన్కూరు లోని భవిత కేంద్రంలో శుక్రవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని జరిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక అవసరాల గల




పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఎంఈఓ జయరాజు, ఐఈఆర్పీలు సాంబయ్య, శైలజ, సిఆర్పీలు కృష్ణ ప్రసాద్, శివాజీ, సుమన్, హరిత, లత, గిరి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువు వరులను ఆశీర్వాదించిన ఎమ్మెల్యే సండ్ర

**తల్లాడ డిసెంబర్ 10 విజయం న్యూస్:** తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో గురువారం నిన్న రాత్రి అంకమ్మ తల్లి కళ్యాణ మండపం లో జరిగిన వివాహ వేడుకలో ఆ గ్రామానికి చెందిన దుగ్గినేని. వెంకటేశ్వర్లు కేశవరాణి, దంపతుల కుమార్తె సింధు రాకేష్



నూతన వధువు, వరులను సత్తుపల్లి శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆశీర్వాదించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడురెడ్డెం వీర మోహన్ రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు దుగ్గిదేవర వెంకట లాల్, వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ దూపాటి. భద్ర రాజు,టి. ఆర్. యస్ జోనల్ అధ్యక్షులు దగ్గుల. శ్రీనివాస రెడ్డి, కేతినేని. చలపతి రావు,మాజీ సర్పంచ్ ముచ్చ. మురళి, సొసైటీ డైరెక్టర్ గోవింద్. శ్రీనివాస రావు, సర్పంచ్ ఓబుళ. సీతారామి రెడ్డి, టి. ఆర్. యస్ యూత్ మండల అధ్యక్షులు శీలం. శ్రీనివాస రెడ్డి,టి. ఆర్. యస్ నాయకులు ఎక్కిరాల. సుదర్శన్, నున్న. తిరుమల రావు,కొమ్మినేని. శ్రీనివాస రావు,ఉపసర్పంచ్ శీలం. ముత్తారెడ్డి, దొడ్డ. చిన్న శ్రీను,బాలపేట సర్పంచ్ కోసూరి. నరసింహారావు,తదితరులు పాల్గొన్నారు.

## యాకయ్య మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు

**బూర్గంపహాడ్, డిసెంబర్ 09(విజయం న్యూస్):** సి.పి.ఐ.ఎం. పార్టీ ఇల్లందు నియోజకవర్గం నాయకులు దేవులపెల్లి యకయ్య మరణం



సిపిఎం పార్టీకి తీరని లోటని బూర్గంపాడు సిపిఎం పార్టీ మండల కమిటీ తెలిపింది యాకయ్య కి సంతాపం తెలుపుతూ ఫోటోకి పూల దండ వేసి నివాళులు అర్పించారు.మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు జోహార్లు కామ్రేడ్ ఇల్లందు నియోజకవర్గంలో సిపిఎం పార్టీ ఎదుగుదలకు ఎంతో కృషి చేశారని తన సింగరేణి ఉద్యోగం కూడా వదులుకొని సిపిఐ ఎం పార్టీసిద్ధాంతానికి కట్టుబడి పూర్తి కాలం సిపిఎం పార్టీలో పనిచేస్తూ ఆ ప్రాంతం ప్రజల ఆదరణ పొందిన గొప్ప నాయకుడని అలాంటి నాయకుడు ఎల్లప్పుడూ ప్రజల పక్షాన కార్మికుల హక్కుల కోసం నిరంతరం అలుపెరగకుండా పోరాటం చేసిన గొప్ప నాయకుడని అన్నారు.

అలాంటి వ్యక్తి చనిపోవడం చాలా బాధాకరమని తెలిపారు యాకయ్య కి సంతాపం తెలుపుతూ వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు భయ్యా రాము, నిమ్మల అప్పారావు, బర్ల తిరుపతయ్య, శనగ రమేష్, వీరయ్య, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.




## లవ్ యూ రామ్'లో స్ఫూర్తి, సందేశం రెండూ ఉన్నాయి

### - మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

- **చిత్ర టీజర్‌ను లాంఛనంగా విడుదల చేసిన మంత్రి పువ్వాడ**

**(ఖమ్మం -విజయం న్యూస్):** తెలుగు సినీ దర్శక నిర్మాత శ్రీ డీ.వై చౌదరితో కలిసి కె దశరథ్ దర్శకత్వం వహించి నూతనంగా తెరకెక్కిస్తున్న 'లవ్ యూ రామ్' చిత్రం టీజర్ ను హైదరాబాద్ లోని రామానాయుడు స్టూడియోలో శుక్రవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి తో పాటు సినీ దర్శకుడు హరీష్ శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సినిమాతో దర్శకుడు కె దశరథ్ నిర్మాతగా, కథా రచయితగా రీఎంట్రీ ఇచ్చారని ఈ సందర్భంగా ఆయనకు మంత్రి పువ్వాడ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ తరానికి కావాల్సిన సందేశం, స్ఫూర్తి ఈ సినిమాలో ఉన్నాయి అని మంత్రి అన్నారు. చిత్రంలో లవ్ స్టోరీతో పాటు, టీజర్ సినిమాలోని ఎమోషనల్ కోణాన్ని కూడా వర్ణిస్తుంది అని నటీనటులు అపర్ణ జనార్దనన్ మరియు రోహిత్ బెహల్ ఇద్దరూ తమ పాత్రలకు తగినట్లుగా కనిపించారని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఈ సినిమా ఘన విజయం సాధించాలని మంత్రి ఈ సందర్భంగా ఆకాంక్షించారు.



# ఎంపీ నామపై సీఎం కేసీఆర్ పొగడ్తల జల్లు

- చెన్నై నీళ్ల సమస్యపై నామఎంతో చక్కగా మాట్లాడారు : సీఎం కేసీఆర్

**ఖమ్మం, డిసెంబర్ 9(విజయం న్యూస్):** బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ నిండు సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ ఎంపీ నామ నాగేశ్వరరావు ను పొగడ్తలతో ముంచెత్తారు. నీళ్ల విషయంలో చెన్నై నగర వాసులు పడుతున్న ఇబ్బందులను ఊటంకిస్తూ వాటర్ బిల్లుపై ఎంపీ నామ ఎంతో అద్భుతంగా మాట్లాడారని, ఆయన మాట్లాడుతున్నప్పుడు యావత్ పార్లమెంట్ సభ్యులంతా నామ వైపే చూడడం ఆశ్చర్య మేసిందని కేసీఆర్ అన్నారు. ఎంతో అద్భుతమైన చెన్నై నగర వాసులు నీళ్ల కోసం పడుతున్న ఇబ్బందులను, వాటర్ సమస్యను నామ ఎంతో చక్కగా పార్లమెంట్ లో ప్రస్తావించి మాట్లాడారని కేసీఆర్ అభినందించారు. చెన్నై నీటి సమస్యపై తీసిన సినిమా కూడా సూపర్ హిట్ అయిందని, దీనిని బట్టి వాటర్ కు ఎంత విలువుందో అందరికీ అర్థమైందన్నారు.అందుకే తెలంగాణా ప్రభుత్వం ఇంటింటికి నల్లా ఏర్పాటు చేసి, దేశానికి ఆదర్శంగా మిషన్ భగీరథ పథకాన్ని అమలు చేస్తున్నామని కేసీఆర్ స్పష్టం చేశారు.

# ఘనంగా తెలంగాణ తల్లి సోనియగాంధీ పుట్టినరోజు వేడుకలు

- జిల్లా సీనియర్ నాయకులు బొల్లు దేవేందర్

**తాడ్వాయి డిసెంబర్ 09 ( విజయం న్యూస్):** తాడ్వాయి మండల కేంద్రం లో మన ప్రియతమ నాయకురాలు ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు యూపీఏ చైర్ పర్సన్ ప్రస్తుత పార్లమెంట్ సభ్యురాలు తెలంగాణ రాష్ట్ర తల్లి శ్రీమతి సోనియమ్మ



జన్మదిన సందర్భంగా తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో జిల్లా సీనియర్ నాయకులు బొల్లు దేవేందర్ గారి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తాడ్వాయి మండల కేంద్రం లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు మరియు కొబ్బరి నీళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ పాక సాంబయ్య , కామారం సర్పంచ్ రేగ కళ్యాణి , సింగిల్ విండో డైరెక్టర్ రంగరబోయిన జగదీష్ , తాడ్వాయి గ్రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్ , మండల నాయకులు అనుమాండ్ల రాజిరెడ్డి , పిట్టల మహేందర్ , కుర్రి పోషాలు , బండారి లక్ష్మణ్ , తమ్మిశెట్టి కొండలరావు , కట్ల ఓదెలు , రాము , సాదు చక్రపాణి , సారయ్య , కల్లెబోయిన రాజయ్య , భద్రయ్య , తదితరులు పాల్గొన్నారు.

## పది మండలాల స్థాయి వాలీబాల్ టోర్నమెంటును

# ప్రారంభించిన ఎస్సైకొండలరావు

**కల్లూరు డిసెంబర్09 (విజయం న్యూస్):** కల్లూరు పట్టణంలో అంబేద్కర్ నగర్ కాలనీలో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆశీస్సులతో,అంబేద్కర్



యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పది మండలాల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను కల్లూరు మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు లక్కినేని రఘు,మండల సబ్ ఇన్స్పెక్టర్ కొండలరావు,టిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు పెడకంటి రామకృష్ణలు సంయు క్తంగా ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్ర మంలో అంబేద్కర్ నగర్ యూత్ సభ్యులు, మాజీ జెడ్పిటిసి మేకల కృష్ణ,వార్డు మెంబర్ ఉబ్బన వెంకటరత్నం,నాయకులు దామల రాజు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో

# రైతులకు అవగాహన సదస్సు

**కల్లూరు డిసెంబర్ 09(విజయం న్యూస్):** మండల పరిధిలో ముచ్చరం గ్రామంలో శని వారం క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్ లిమిటెడ్ ఆధ్వ ర్యంలో రైతు అవగాహనా సదస్సు నిర్వహిం చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మామి డి పంటలలో ముఖ్యమైన చీడ పిడల గురిం చి వివరించారు.మామిడి పంటలలో ప్రధాన మైన తేనమంచు పురుగు సమస్యకు నూత న టెక్నాలజీ కలిగిన “స్నాపర్” యొక్కపని తనాన్ని రైతులకి వివరించారు.అధిక పుత మరియు అధిక కాత కోసం “న్యూట్రోజెన్” తప్పనిసరిగా మూడు సార్లు వాడాలని సూచించారు.ఈ అవగాహనా సధస్సుకు 160 మంది రైతులుపాల్గొన్నారు.ఈ కార్యక్ర మంలో క్రిస్టల్ కంపెనీ ప్రతినిధులు జెడ్బి హెచ్ మురళీ కృష్ణ,జెడ్ ఎమ్ ఎమ్ ప్రశాంత్,ఆర్ బిఎమ్ శ్రీనివాసరావు,ఆర్ఎమ్ఎమ్ భార్గవ్, డిజిఎమ్ రామకృష్ణ పరమహంస,ఎస్ ఐఓ రావుల రామకృష్ణ తరితరులు పాల్గొన్నారు.



## ములుగు ఎమ్మెల్యే సీతక్క, బానోత్ రవిచందర్‌లపై చేసిన విమర్శలకు

# తెరాస నాయకులు బహిరంగ క్షమాపణ చెప్పాలి

### మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింత క్రాంతి

**తాడ్వాయి డిసెంబర్ 09 (విజయం న్యూస్):** గోవిందరావుపేట మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కు రణదీప్ గౌడ్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ మండల సమావేశాన్ని ఏర్పాటు చేయగా అట్టి సమావేశానికి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింత క్రాంతి విచ్చేసి తెరాస నాయకులు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని సీతక్క గారిని కానీ, కాంగ్రెస్ పార్టీ నాయకులను విమర్శిస్తే ఊరుకునేది లేదని అన్నారు.

ఈ సందర్భముగా చింత క్రాంతి మాట్లాడుతూ దళిత బంధు విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ములుగు జడ్పి చైర్మన్ కుసుమ జగదీష్ వైఖరిని ఖండించిన జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ రవిచందర్ ను తీవ్ర విమర్శలు చేస్తున్న తెరాస నాయకులు హద్దులో ఉండాలని, నోరును అదుపులో పెట్టుకుని మాట్లాడాలని అన్నారు. ములుగులో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని ఓర్చుకోలేని తెరాస నాయకులు మతి తప్పి మాట్లాడుతున్నారని అన్నారు.

ప్రభుత్వ ఉత్తర్వుల మేరకే దళిత బంధు లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రస్తుత ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క కి దళిత బంధు రావడం ఓర్చుకోలేని తెరాస నాయకులు అసత్య ప్రచారాలు, అనాలోచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, తెరాస నాయకులు హద్దు మీరితే ఉపేక్షించేది లేదని, వెంటనే సీతక్క మరియు రవిచందర్ గార్లపై చేసిన వ్యాఖ్యలు వెనక్కు తీసుకోవాలని, బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సీతక్క గారు కరోన



కాలంలో కానీ, వరదల వలన నష్టపోయిన ప్రజల దగ్గరకు నిత్యం సేవా కార్యక్రమాలతో ప్రజలతో మమేకమై, నష్టపోయిన ప్రజలకు అందుబాటులో ఉంటూ, కష్ట, నష్టాల్లో తోడుగా ఉంటూ ప్రజా సేవకురాలిగా గుర్తింపు తెచ్చుకుంది. అలాంటి సీతక్క గారిని విమర్శించే నైతిక విలువలు కూడా మీకు లేవని అన్నారు. అలాగే ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు తెరాస నాయకులు ఏ కలుగులో దాక్కున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ఇంట్లో ఉండి, నిత్యం ప్రజాసేవలో ఉండే సీతక్క గారిని విమర్శించడం సరైన పద్ధతి కాదని అన్నారు.

ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, జాటోత్ చంద్రకాంత్, కొల్లు శ్రీనివాస్ రెడ్డి, గాజుల కిరణ్, బాలరాజు, ప్రవీణ్, చెరుకుల సురేష్, పత్రి మధు, దాసరి సాహిత్, గజ్జెల నవీన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

కేవలం రూ.299/- లకే
పుట్టినరోజు శుభాకాంక్షల యాడ్
మీరు.. మీ స్నేహితులు.. బంధువులు.. చిన్నారులు
పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పాలనుకుంటున్నారా..
అయితే మీకోరిక తీర్చేందుకు తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రచారం చేసేందుకు
విజయం తెలుగు దిన పత్రిక సిద్ధంగా ఉంది.
కేవలం రూ.299 లకే 4X6 సైజులో పుట్టిన రోజు ప్రకటన ప్రచురిస్తాం
ఎందుకు ఆలస్యం.. వివరాలకు సంప్రదించండి
8309315365